
# కథాంవేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

# పురుషులందు...

అగస్త్యప్రగడ హేమంత

'ఫలానా ఓ సంఘటన హఠాత్తుగా సంభవించడం వేరు, అదే సంఘటన ఫలానా కొంతకాలం తర్వాత ఖచ్చితంగా సంభవిస్తుందని ముందుగానే తెలియడం వేరు. భవిష్యత్ కళ్ళముందుకి రావడమనేది కొన్ని సందర్భాల్లో భరించలేని విషయమే. ఒక్కముక్కలో చెప్పాలంటే నరకం...' మనసులోనే అనుకున్నాడు సత్యమూర్తి.



అతనికి ఆవేదనగా ఉంది. ఆ సందర్భంలో తన గుండెలో ఉన్నది అగ్నిపర్వతమో, హాలాహలమో, లేక ఆరెండింటినీ తనలో ఇముడ్చుకుని అల్లకల్లోలమౌతున్న ఓ మహాసముద్రమో తెలియనంత అలజడిగా తయారయింది. కొన్ని గంటల క్రితం తను చెవులారా విన్న 'నిజం' అతనికి నమ్మశక్యంగా లేదు. కానీ నమ్మక తప్పడం లేదు. అందుకు కారణం చేతిలో వున్న మెడికల్ రిపోర్ట్స్. 'కాదు కాదనుకున్నా నిజం అబద్ధమైపోదు' అనేందుకు సాక్ష్యంలా.. చాలా బరువుగా, భారంగా, తనని వెక్కిరిస్తున్నట్టుగా ఉన్నాయవి. వాటినలా చూస్తుంటే భార్య గుర్తొచ్చిందతనికి.

"దేవుడంటూ దిగొచ్చి నాకంటూ వరమిస్తానంటే ఆ క్షణంలో నే కోరుకునేదొకటే! ఈ పసుపు కుంకాలూ, పూలూగాజుల్తో పుణ్యస్త్రీగా మీ చేతుల్లో మీకంటే ముందు పోవాలని..." అనే భార్య మాటలూ గుర్తొచ్చాయి.

సత్యమూర్తి గుండె నీరైపోయింది. ఉన్నట్టుండి దుఃఖం ఉప్పెనలా పొంగుకొచ్చింది. ఇక ఉండబట్టలేనట్టుగా... పొగిలి పొగిలి... శబ్దం బయటకి రాకుండా ఏడ్చేశాడతను.

ఆ బాధంతా.. తను పోతున్నందుకు కాదు! అసలామాటకొస్తే అరవయ్యేడేళ్ళంటే జీవితంలో అంతిమదశ. అంతా అనుభవించేసిన దశ. ఇక తను జీవితంలోంచి రిటైర్ అవ్వాల్సిన దశే! కానీ... పోతూ పోతూ భర్తగా తన భార్య కోరికని తీర్చకుండా

కథా నిలయం
శ్రీకాకుళం



## అందగత్తె

"అదేమిట్రా, సురేష్ అంత అనాకారిని పెళ్ళాడా వేంటి?" బాధగా ప్రశ్నించాడు



చాలారోజులకు కలిసిన చిన్ననాటి స్నేహితుడు వైభవ్.

"అనాకారా! ఎవడ్రా అమాటన్నది? ప్రతి నెలా ఆవిడ తెచ్చియిచ్చే జీతం నా చేతికిచ్చినపుడు ఎంత అందంగా వుంటుందో తెల్సా!"

**– కలవకుంట్ల గురునాథపిళ్ళ**
(మదనపల్లె)

## ఊరెళితే...

"మీ పెళ్లాం ఊరెళితే మీరెలా గడుపుతారు!" అడిగారు ఓ టీవీ ఛానెల్ వారు, మన్మథరావుని.

"మొదటి పెళ్లామా? రెండవ పెళ్లామా?" ఠక్కున అడిగాడు మన్మథరావు.

## ఫ్రీగిఫ్ట్

"మా కంపెనీ ఫ్యాన్ కొంటే స్కేల్ ఫ్రీగా యిస్తాం!" చెప్పాడు సేల్స్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్‌తో.




"స్కేలెందుకు?"

"మధ్య మధ్యలో ఆగిపోతే తొయ్యడానికి?" తాపీగా అన్నాడు సేల్స్ ఎగ్జిక్యూటివ్.



**– కె.రాజేశ్వరి**
(విజయవాడ)




పోతున్నానన్నదే అతని బాధంతా. అందుకే, గుండె కరిగిపోయేలా తన వేదనంతా వెలిగక్కేశాడు. అలా ఎంతసేపు ఏడ్చాడో అతనికి గుర్తులేదు. తెప్పరిల్లి చూసేసరికి సూర్యుడు చల్లబడడానికి ఆయత్త మౌతూ కనిపించాడు.

ఇంతలో.. "ఇక్కడున్నారా!" అంటూ వినిపించింది భార్య సుభద్ర కంఠం.

ఉలిక్కిపడ్డాడు సత్యమూర్తి. గబగబా మొహం తుడుచుకుని మామూలయ్యాడు.

"ఏం చేస్తున్నారూ?" దగ్గరకొచ్చి అడిగింది.

"ప్రకృతిని ఆరాధిస్తున్నాను" ముఖానికి నవ్వు పులుముకుంటూ చెప్పాడు.

పనిలో పనిగా పరిశీలనగా చూశాడు భార్యని. దోసెడు వెడల్పు అంచున్న కంచిపట్టు చీర, ముఖాన కాసింత కుంకుమ బొట్టు, కళ్ళకి కాటుక, మెడకింద గంధం చారికలు, కాళ్ళనిండా పసుపు, తలలో పూలు... నిండు ముత్తయిదువకి తార్కాణంలా నిలుచుని ఉన్న ఆమెనలా చూస్తుంటే అతని కడుపు తరుక్కుపోయింది. దుఃఖం ఉబికి రాబోయింది. అతికష్టం మీద నిగ్రహించుకున్నాడు.

"ఏమిటి విశేషం? ఇంత హడావిడిగా ఉన్నావ్?" అడిగాడు.

"గుర్తులేదా? ఇవాళ శ్రావణ మంగళవారం. పేరంటానికి వెళ్ళొచ్చాను. మీకు పచ్చి చలిమిడంటే ఇష్టం కదా! ఇద్దామని పట్టుకొచ్చాను. ఇంద..." చెప్పి, తను వాయనంలో తెచ్చిన చలిమిడి ముద్దని అతని చేతిలో పెట్టేసి అక్కణ్నుంచి వెళ్ళిపోయింది.

భార్య వెళ్ళిపోయిన తర్వాత... అతన్లో మళ్ళీ వేదన వరదలా పొంగుకొచ్చింది. అంతే... ఇంకోసారి కూడా వెక్కి వెక్కి ఏడ్చేశాడతను. పనిగట్టుకుని అక్కడికి వచ్చి అతడ్ని పలకరించేవాళ్ళు లేక పోవడంతో అలా చాలాసేపు ఏడుస్తూనే వుండిపోయాడు.

★ ★ ★

"ఉదయం నుంచీ గమనిస్తున్నాను మిమ్మల్ని! ఏమిటో అదోలా ఉన్నారు. ఏం జరిగింది?" మంచం మీద పడుకున్న భర్త కాళ్ళదగ్గర కూర్చుంటూ అడిగింది సుభద్ర.

భార్య ప్రశ్నకి అదిరిపడ్డాడు సత్యమూర్తి. "అబ్బే... అదేంలేదు.. అదేం కాదు.." తడబడ్డాడు.

"అదిసరే.. ఉదయం హాస్పిటల్‌కి వెళ్ళారు కదా! ఏమన్నాడు డాక్టరూ?" భర్త కాళ్ళు నొక్కుతూ ఆరాతీసింది.

'నేను ఇంకెంతో కాలం బతకనన్నాడు.' మనసులోనే అనుకున్నాడు. పైకి మాత్రం... "ఏంలేదని చెప్పాడు" అన్నాడు.

"మరి.. వాంతులూ.. అన్నం సరిగ్గా దిగకపోవడం.. నీరసం.. ఇవన్నీ ఎందుకంటా?" అనుమానంగా ప్రశ్నించింది.

'అదంతా నాకొచ్చిన కేన్సర్ తాలూకు ప్రభావం...' అన్న నిజం చెప్పలేకపోయాడు. "అబ్బే! ఊరికే.. అజీర్ణం తాలూకు ప్రభావాలే అవన్నీను. డాక్టరే చెప్పాడు." అశువుగా మళ్ళీ మరో అబద్ధం చెప్పేశాడు.

అతని మాటలకి తృప్తి పడ్డదానిలా హాయిగా నిట్టూర్చింది సుభద్ర.

"ఇంతేనా! ఏవిటో ఎక్స్‌రేలూ.. ఆ టెస్ట్‌లూ, ఈ టెస్ట్‌లూ అంటే నేను ఊరికే ఖంగారుపడిపోయాను. ఇంతేనన్నమాట!" తేలిగ్గా అనేసింది.

భార్యనీ, ఆమె ప్రశాంతతనీ, అమాయకత్వాన్నీ చూస్తుంటే అతని మనసు ద్రవించిపోయింది. "సుభద్రా!" ఆర్తిగా పిల్చాడు.

"ఊఁ!" మెత్తగా పలికింది.

"ఓ మాటడుగుతాను. చెబుతావా!"

"అడగండి."

"ఇంతవరకూ నావల్ల నీకంటూ తీరని కోరికలేమైనా ఉన్నాయా?" సంశయిస్తూనే అడిగాడతను.

మొదట విస్తుబోయిందామె. అంతలోనే సర్దుకుంది. "ఊహూఁ.. లేవు" క్షణం ఆలోచించిన తర్వాత చెప్పింది.

"పోనీ... ఇకముందు నావల్ల నీకంటూ తీరాల్సిన కోరికలేమైనా ఉన్నాయా?" మళ్ళీ అడిగాడు.

"ఉంది. ఒకే ఒక్కటి.. పుణ్యస్త్రీగా పసుపుకుంకాల్తో పోవడం" మెల్లగా అంది.

నిలువునా నీరైపోయాడు సత్యమూర్తి. 'లేదు.. నీ కోరిక తీరదు. నీ గాజులూ, పూలూ, బొట్టూ కాటుకా ఇవన్నీ ఇంకెంతో కాలం ఉండవు- నీకు! నేను.. నీ కోరిక తీర్చలేను. నన్ను క్షమించు సుభద్రా.' అని అప్పటికప్పుడు ఆమె కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పుకోవాలన్నంత ఆవేశం వచ్చిందతనికి. కానీ అనుకున్న వెంటనే ఆపని చెయ్యలేకపోయాడు. కారణం ఒకటే.. 'నిజం' తెలిసిన మరుక్షణం భార్య గుండె ఆగిపోతుందన్న విషయం అతనికి తెలుసు.

"ఏవిటి మాట్లాడరూ?" అన్న భార్య పలకరింపుతో తిరిగి ఈలోకంలోకి వచ్చాడు సత్యమూర్తి.

"ఏం లేదు.. ఒకవేళ నీకంటే ముందు నేను పోయాననుకో! అప్పుడు నువ్వేమౌతావోనని ఆలోచిస్తున్నాను." చెబుతుంటే గబుక్కున పైకి

లేచి తన చేత్తో తక్కున అతని నోరు మూసేసింది సుభద్ర.

ఆమె ఖంగారు చూస్తే అతనికి జాలి, దాంతో పాటు నవ్వు రెండూ ఒకేసారి పుట్టాయి.

"అయినా.. నాకు తెలియకడుగుతాను.. భర్త పోయాక కూడా బొట్టు పెట్టుకోకుండా ఈకాలంలో ఎవరుంటున్నారు చెప్పు? ఎవరో కొందరు చాదస్తులూ, వయసు మళ్ళినవాళ్ళూ తప్ప చదువుకున్న వాళ్ళెవరూ బొట్టూ గాజులూ మానట్లేదు. ఇంకా చెప్పాలంటే వయసుంటే పెళ్ళిళ్ళు కూడా చేసుకుంటున్నారు తెలుసా!" నవ్వుతూ అన్నాడు.

"నిజమే! కానీ అవన్నీ జరగడానికి ముందు.. మగాడు పోయిన పదో రోజు అతని భార్యకి బొట్టు చెరిపేయడం, గాజులు పగలగొట్టించడం, తెల్ల చీర కట్టించడం, కీడుబట్ట వేయడం.. ఆమెకి సంభవించిన ఈ దౌర్భాగ్యాన్ని సాటి ఆడవాళ్ళు నోట్లో జీలకర్ర, మెళ్ళో పసుపుకొమ్ము వేసుకుని చూడ్డం... ఈతతంగాలన్నీ యధావిధిగా చేస్తున్నారుగా! నేనంటున్నది ఇదుగో ఈ కార్యక్రమాలు జరగకూడదనే! అదంటేనే నాకు భయం." చెబుతుంటే ఆమె గొంతు మాత్రమే కాదు.. శరీరం కూడా ఒణికిపోయింది. సత్యమూర్తి కదిలిపోయాడు. వణికిపోతున్న భార్యని దగ్గరకి లాక్కుని గుండెలో పొదువుకున్నాడు. గువ్వలా ఒదిగిపోయిందామె. భర్త స్వాంతన లభించినందుకో ఏమో! ఆ తర్వాత హాయిగా నిద్రపోయింది.

కానీ... సత్యమూర్తికి మాత్రం నిద్రపట్టలేదు. అమాయకంగా మంచం మీద నిద్రపోతున్న భార్యనీ, ఆమె ముఖాన మెరుస్తున్న బొట్టునీ చూస్తుంటే, అంతకు ముందు అతన్లో ప్రవేశించిన అలజడి మరింత అధికమైంది. ఎలా? ఏవిటి చెయ్యడం? ఆలోచిస్తుంటే ఆ సమస్యకి రెండే రెండు పరిష్కారాలు కనిపించాయతనికి.

మొదటిది... తను పోకుండా ఉండడం! అది తనకే కాదు.. మహామహులకి కూడా- అసాధ్యమని అతనికి తెలుసు. అందుకే మొదటి పరిష్కారాన్ని మనసులోంచి తుడిచేశాడు.

ఇక రెండోది.. తాను పోయిన తర్వాత కూడా సుభద్ర సుమంగళిగానే ఉండిపోవడం. అందుకు కావలసిన ఏర్పాట్లు తానే స్వయంగా చేయడం! ఆలోచిస్తుంటే ఆ రెండో పరిష్కారమే బావున్నట్టనిపించింది.

అంతే! ఆ తర్వాత ఇక క్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు సత్యమూర్తి. వెంటనే లేచి పెన్ను పేపర్ అందుకున్నాడు. తన కొడుకులిద్దర్నీ సంబోధిస్తూ రాయడం ప్రారంభించాడు.


చిరంజీవులు శివరాం, జయరాంలకి ఆశీస్సులు. మనిషికి తన జీవితకాలంలో ఎన్నో కోరికలు పుడుతుంటాయి.

కానీ వాటన్నిటిలోకీ ఆపత్సమయాల్లోనూ, అవమానపడ్డ సందర్భాల్లోనూ, అంతిమ కాలంలోనూ పుట్టే కోరికలకే ప్రాధాన్యం ఎక్కువ. ఇప్పుడు నేనూ చివరిదశలోనే ఉన్నాను. నా ఆయుర్దాయం ఇంక ఆర్నెల్లకంటే బహుశా ఎక్కువ లేకపోవచ్చు. ఇదుగో- ఇలాంటి సందర్భంలోనే నాకో కోరిక పుట్టింది. అదేమిటో తెలుసా.. మీ అమ్మ కోరిన కోరికని ఎల్లాగైనా తీర్చాలన్న నిశ్చయం! ఇక.. మీ అమ్మ కోరికేమిటో తెలుసా! తాను ఉన్నంత కాలం పసుపు కుంకాల్తో ఉండడం! ఆ తర్వాత పుణ్యస్త్రీగా పోవడం. ఈ కోరిక వింతగా ఉంది కదూ! అయినాసరే అది తీర్చడం నా ధర్మం. అందుకే చెబుతున్నాను. నేను పోయాకా పదో రోజు ధర్మోదకాలు ఇవ్వండి! కానీ మీ అమ్మకి పసుపు కుంకాలు తీయించడం, తెల్ల చీర కట్టించడం లాంటి తంతులేవీ జరిపించకండి. ఏభై ఏళ్ళు నాతో కలిసి కాపురం చేసిన సుభద్ర ఎప్పటికీ నిత్యసువాసినే అవుతుంది. కానీ నేను పోయినా పూర్వసువాసిని కాదు... కారాదు. ఇది నా చివరి కోరిక. దీన్ని మీరంతా తీరుస్తారని ఆశిస్తూ...

మీ నాన్న."

ఉత్తరం రాయడం పూర్తి చేసి పైకిలేచాడు సత్యమూర్తి. ఓ మంచి నిర్ణయం తీసుకోగలిగినందుకు అతనికిప్పుడు చాలా తృప్తిగా ఉంది. అటుపైన.. ఆ క్షణంలో అతనికి ఒకటే అనిపించింది... "ఫలానా ఓ సంఘటన హఠాత్తుగా సంభవించడం వేరు. అదే సంఘటన ఖచ్చితంగా ఫలానా కొంత సమయం తర్వాత సంభవిస్తుందని ముందుగానే తెలియడం వేరు. అలా తెలిసాక కూడా అందుకు సంబంధించిన వ్యక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వేరు.

అసలామాటకొస్తే చరమదశకి చేరుకున్న ప్రతి భర్తా, తను పోయినాసరే తన భార్య పసుపుకుంకాలు తీయరాదన్న ఓ శాసనాన్ని రాసి పెట్టగలిగితే, అదే తన ఆత్మకి శాంతి కలిగించగల చివరి కోరికగా పేర్కొనగలిగితే, ఈ సమాజంలో ఇక ముందు ఏ భార్యా 'విధవ' కాలేదు. నిజానికి సంఘాన్ని సంస్కరించిన వాళ్ళూ, సమాజాన్ని మార్చేవాళ్ళూ మాత్రమే కాదు.. తాను పోయాక కూడా, తన మూలంగా, తన వాళ్ళు బాధపడకుండా చేసిపోయేవాళ్ళు కూడా మహాత్ములే. ఇంకా చెప్పాలంటే పురుషులందు పుణ్యపురుషులు.." అని! ★



## చిలక జోస్యం

మనం రోడ్డుమీద వెళ్తుంటే చాలామంది కోయవాళ్ళు కనిపిస్తూ వుంటారు. వాళ్ళ దగ్గర అబ్దుల్ కలామ్ మొదలుకుని చిరంజీవి వరకూ వారితో దిగిన ఫోటోలు వుంటాయి. అది చూసి అమాయక ప్రజలు ఎందరో మోసపోతుంటారు కూడా. ఒక్క అక్షరం కూడా రాని ఈ కోయదొరలు మాత్రం ఆరు భాషల్ని అనర్గళంగా మాట్లాడగలరు. ఆంధ్రలోనే కాక, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రకి కూడా వీళ్ళు వెళ్తారట! ఇటీవల ఖమ్మం జిల్లాలో మహాయంత్రం పేరిట వీరు సప్లయ్ చేసిన బోగస్ యంత్రాన్ని పోలీసులు పట్టుకుని మొత్తం వీరి కథని బయటపెట్టారు. మొత్తం ఆంధ్రాలో తొమ్మిదివందలమంది కోయదొరలున్నారట! 'మనుష్యుల బలహీనతల్ని ఆధారంగా చేసుకుని మేం డబ్బులు వసూలు చేస్తామని, ఈ జీవితం బాగున్నా ప్రభుత్వం తమకు ఎలాంటి రుణ సౌకర్యం కలిగించడంలేదనీ' వారు వాపోయారు.

– [illegible]

